# వ్యవసాయంలో శాస్త్రీయంగా ఆర్గానిక్ పద్ధతులు పాటించాలి కేంద్ర మంత్రి జితేందర్ సింగ్





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**వ్యవసాయంలో శాస్త్రీయంగా ఆర్గానిక్ పద్ధతులు అవలంబించాలని కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ అన్నారు. విత్తనమే ప్రధానంగా వ్యవసాయంలో వచ్చే సమూల మార్పులతో పాటు సేంద్రియ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి సేంద్రియ రైతు సమ్మేళనం రెండవ రోజు శుక్రవారం శంకరపల్లి లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర శాస్త్ర సాంకేతిక భూ విజ్ఞాన శాస్త్రవేత్త కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ హాజరై మాట్లాడుతూ వ్యవసాయానికి డిగ్రీ పట్టాలు అవసరం లేదని చదువు లేనివారు కూడా సేంద్రియ వ్యవసాయం చేసి అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం దిశగా అడుగు వేయాల్సిన అవసరం ఉందా అని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వాడకం పెరిగిపోవడంతో భూసారం దెబ్బతింటుందని భూమి ఆరోగ్యాన్ని కాపాడడానికి మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అనుసరించాలనే సూచించారు ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఏకలవ్య ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 110 మంది లబ్ధిదారులకు 30 60 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ కోసం మధ్యవర్తులు నమ్మకుండా నేరుగా క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎవరికి ఇబ్బంది కలిగిన ఎలాంటి సమస్య ఉన్న అందరికీ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు వచ్చినా ఇలాంటి సమస్యలు వచ్చినా సీఎం ఆఫీస్ కార్యాలయంలో కలిసి వారి యొక్క వినతి పత్రాలు అందజేయాలని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో మాజీ సి డి సి చైర్మన్ విజేందర్రెడ్డి , పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటా



**నర్సాపూర్ , వాస్తవ తెలంగాణ :** కార్యకర్తలకు ఏ నష్టం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎమ్మెల్యే సునీత రెడ్డి కార్యకర్తలకు ధీమాను ఇచ్చారు శనివారం నరసాపురం ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా సునీత రెడ్డి శివంపేట మండల పరిధిలోని సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అక్కడనుండి కార్యకర్తల భారీ బైక్ ర్యాలీ మధ్య నర్సాపూర్ చేరుకున్నారు నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు ఎమ్మెల్యే సునీత రెడ్డికి క్రేన్ సాయంతో భారీగా జమాల వేసి సునీతా రెడ్డిని సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆర్యాలయంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు తెచ్చిన భారీ కేకును ఎమ్మెల్యే సునీత రెడ్డి కార్యకర్తల మధ్య ఆమె అభిమానుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే నాకు బలం అని కార్యకర్తల అండతోని నేను ముందుకు సాగుతున్నానన్నారు జీవితాంతం తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం పనిచేస్తానని అన్నారు అనంతరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సునీత రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి సునీత రెడ్డి ని శాలువాలతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయుముద్దీన్ శివంపేట ఎంపీపీ హరికృష్ణ ఆయా మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ రమణ గౌడ్ రామా గౌడ్ నాయకులు సత్యం గౌడ్ సూరారం నరసింహులు జ్ఞానేశ్వర్ ఆనంద్ కుమార్ శశిధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ:** మేడ్చల్ మున్సిపాలిటీలోని కిష్టాపూర్ నాలుగో వార్డులో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కిష్టాపూర్ నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తొంట యాదయ్య, నవీన్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరుశురాం మాదిగ, స్వామి దశరథ,హరి, పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి పట్టణంలోని ఈరోజు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా వేసి నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు.డివిఎంసి మెంబర్ తంబళ్ల దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ పోతు రాజు పవన్,జిల్లా కార్యదర్శి జూగోల్ల రాజు తదితరులు పాల్గొన్నారు. తంబళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకల సందర్భంగా దళిత నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ బీహార్ లోని చందా గ్రామంలో తండ్రి శోభిరామ్, తల్లి బసంతి దేవి గార్లకు ఎనిమిదవ సంతానం.అయినప్పటికీ 19 08 ఏప్రిల్ 5 నాడు జన్మించాడు. ఆయన దేశంలో అత్యున్నత పదవులను అలంకరించారు స్వతంత్ర సమరంలో భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలు సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా వ్యవహరించారు. 50 సంవత్సరాలు చట్టసభల్లో సభ్యునిగా ఉండడం ప్రపంచ రికార్డు అన్ని వర్గాల ఆదరణ సేవా భావంతోనే వారు అన్ని దశాబ్దాలు రాజకీయ ప్రజా జీవితంలో కొనసాగారు. నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రావ్ ఆదర్శమని చెప్పుకోవచ్చు. కార్మికులకు మంత్రిగా ఉన్నప్పుడు మంచి స్థానం అందించి కార్మికుల దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు. అలాగని అర్థ విప్లవం ప్రారంభించిన దేశంలో ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం కల్పించారు. ఆయన ఉన్నతమైన పదవిలో ఉపముఖ్యమంత్రిగా చేసినప్పుడు ప్రతి పౌరుడు ముందంజలో నడవాలని పిలుపునిచ్చారు.

మనం కూడా ఆయన బాటలో నడవాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సీతారాముల కళ్యాణం ప్రశాంతంగా జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** శ్రీరామ నవమి సందర్భంగా కళ్యాణ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ పరిదోష్ పంకజ్ సూచించారు. సంగారెడ్డిలో భద్రత ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన వెంట డిఎస్పీ సత్య గౌడ్, సిఐ రమేష్ పర్యవేక్షించారు

# చౌటకూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చౌటకూర్ //వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్ 5:** మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని,కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి 117వ జయంతి వేడుకలు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,జయంతి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తాసిల్దార్ మన్నే కిరణ్ కుమార్ హాజరయ్యారు సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌కి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ బీహార్ లోని చంద్వ గ్రామంలో తండ్రి శోబిరం తల్లి బసంతిదేవి గార్లకు 8వ సంతానం 1908 ఎప్రిల్ 5 నాడు జన్మించారు,జగ్జీవన్ రామ్ దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విదంగా వ్యవహరించారు.భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ,రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు వారి సొంతం. దానితో పాటుగా 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం ప్రపంచ రికార్డు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే వారు అన్ని దశాబ్ధాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారు. నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శం. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యల కొరతకు పరిష్కారం కల్పించారు,బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని అని అన్నారు కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్ గ్రామ అధ్యక్షుడు రమేష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మనోజ్ సుకుమార్ చక్రపాణి ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో మాజీ చైర్మన్ చంద్రారెడ్డి...



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కోటర్స్ లో స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తెల్లా శ్రీధర్, మాజీ కౌన్సిలర్ బీజ్జా శ్రీనివాస్ గౌడ్, మాది రెడ్డి వెంకట్ రెడ్డి, పంగా హరిబాబు, సురివి శ్రీనివాస్ గౌడ్, అన్నం రాజు సురేష్, వామన్, రామారావు కాలనీ అసోసియేషన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన: బక్క సత్యనారాయణ గౌడ్



### ఈ పథకం నిరుపేదల కుటుంబాలకు ఒక వరం



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని తూప్రాన్ మండల ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు బక్క సత్యనారాయణ గౌడ్, గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తూప్రాన్ మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బక్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామానికి సంబందించిన రేషన్ షాపులో సన్నబియ్యం పథకం ప్రారంభించడం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు.. పేద వారి గుండెల్లో సీఎం రేవంత్ రెడ్డి శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించారు అని వివరించారు. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. అనే ఉద్దేశంతో ఈ నేపథ్యం లోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేదవారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం. అని చెప్పారు, లబ్ధిదా రులు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియో గించుకోవాలని సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని,అభివృద్ధిసాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శీల యాదగిరి, చెట్లపల్లి కుమార్, వడ్ల శ్రీను, వడ్ల బులింగం, మన్నె కృష్ణ, అల్లాడి రాములు, జనార్ధన్,స్వామి, మన్నె ముత్యాలు, బక్క నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ :** మేడ్చల్ మున్సిపాలిటీలోని కిష్టాపూర్ నాలుగో వార్డులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ రాములు మరియు నవీన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి మహనీయులకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమంలో పాపన్న గారి రాజు, నహిమియా, అశోక్, బుజ్జి, ఈశ్వర్,కోటగిరి అశోక్, పాల్గొన్నారు.

